నిర్బంధం మధ్య బీఆర్ఎస్ నిరసన

● రాజీవ్ రహదారి పై ఓవర్ ప్రారంభించాలని ఆందోళన

బీఆర్ఎస్ కార్యకర్తలను అదుపులోకి తీసుకుంటున్న పోలీసులు

పాలకుర్తి, జూలై29: బసంత్‌నగర్ సమీపంలోని రైల్వేలైన్‌పై నిర్మించిన పై ఓవర్ వంతెన ప్రారంభంలో జాప్యంపై బీఆర్ఎస్ నాయకులు నిరసనకు దిగారు. రాజీవ్ రహదారి ముట్టడికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కౌశిక హరి పిలుపునిచ్చారు. దీంతో పోలీసులు ముందస్తుగా కౌశికహరి, లత దంపతులను ఇంట్లోనే అరెస్టు చేశారు. పాలకుర్తి, అంతర్గాం, ఎన్టీపీసీ, రామగుండం ప్రాంతాలకు చెందిన బీఆర్ఎస్ కార్యకర్తలు ఒక్కొక్కరుగా రాజీవ్ రహదారి వద్దకు చేరుకున్నారు. అంతర్గాం ఎస్ఐ వెంకటస్వామి నిరసన కారులను అదుపులోకి తీసుకొని రామగుండానికి తరలించారు. బసంత్‌నగర్ నుంచి సుమారు 50 మంది కేశోరాం కాంట్రాక్టు కార్మికులు ముట్టడికి ప్రయత్నించగా పోలీసులు వారిని చెదరగొట్టారు. సుమారు నాలుగు గంటలు పై ఓవర్‌కి ఇరువైపులా పోలీసులు మోహరించారు. ఎన్టీపీసీ సీఐ కే ప్రవీణ్‌కుమార్, అంతర్గాం, బసంత్‌నగర్, ఎన్టీపీసీ ఎస్ఐలు వెంకటస్వామి, స్వామి, సతీశ్ బందోబస్తును పర్యవేక్షించారు. అదుపులోకి తీసుకున్న బీఆర్ఎస్ కార్యకర్తలు మాదా సుశ్రీనివాస్, బత్తిని సతీశ్‌గౌడ్, నిమ్మరాజుల రవి, ప్రసాద్ తదితరులను మధ్యాహ్నం వదిలేశారు. కాగా పై ఓవర్‌పై చిన్న చిన్న పనులు ఇంకా పూర్తికాలేదని, అందుకే ప్రారంభం జాప్యం అవుతుందని హెచ్‌కేఆర్ మేనేజర్ రామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. పై ఓవర్ వంతెన నిర్మాణం పూర్తయి ఆరునెలలు గడిచినా కేవలం మంత్రుల అపాయింట్‌మెంట్ రావడం లేదని ప్రారంభించకపోవడం సరికాదని బీఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి ముల్కల కొమురయ్య పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే వంతెనను ప్రారంభించాలని డిమాండ్ చేశారు. శాంతియుతంగా నిరసన చేస్తున్న బీఆర్ఎస్ నాయకుడు కౌశికహరితోపాటు, పార్టీ నాయకులను అరెస్టు చేయడాన్ని ఖండించారు.

పోటాపోటీగా నంది పంపు హౌస్ డెలివరీ సిస్టర్స్ సందర్శన

ధర్మారం, జూలై 29: నంది మేడారం లోని నంది పంప్ హౌస్ డెలివరీ సిస్టర్న్‌లను కాంగ్రెస్ నాయకులు పోటాపోటీగా సందర్శించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరికలతో కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లంపల్లి ప్రాజెక్టు ద్వారా నంది పంప్ హౌస్ నుంచి మోటార్లను ఆన్ చేసి గోదావరి జలాలను విడుదల చేయగా, ఆ పార్టీ నాయకులు సిస్టర్న్‌లను సందర్శించిన విషయం తెలిసిందే. గోదావరి జలాల ఎత్తిపోతల ఘనత బీఆర్ఎస్‌కు దక్కుతుందనే ఉద్దేశంతో కాంగ్రెస్ నాయకులు సోమవారం అక్కడికి వెళ్లి సందర్శించారు. ఈ సందర్భంగా వారు బీఆర్ఎస్ నాయకులపై విమర్శలు చేశారు. ఎల్లంపల్లి ప్రాజెక్టులోకి 17 టీఎంసీల వరద రావడంతోనే ప్రభుత్వం గోదావరి జలాలను పంపింగ్ చేస్తుందని వారు వివరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గాగిరెడ్డి తిరుపతి రెడ్డి, ఏఎంసీ చైర్మన్ లావుడ్య రూప్లా నాయక్, నాయకులు కొడారి అంజయ్య, కోమటి రెడ్డి రవీందర్ రెడ్డి, కాడే సూర్యనారాయణ, దేవి జనార్ధన్, చింతల జగన్మోహన్ రెడ్డి, తాళ్లపల్లి లింగయ్య గౌడ్, జనగామ లక్ష్మి పాల్గొన్నారు.

బడ్జెట్‌లో మత్స్యకారులను విస్మరించిన రాష్ట్ర ప్రభుత్వం

కమాన్‌పూర్, జూలై 29: రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో మత్స్యకారులను విస్మరించిందని జిల్లా మత్స్యకార సహకార సంఘం డైరెక్టర్ తాళ్ల తిరుపతి అన్నారు. కమాన్‌పూర్ ప్రెస్‌క్లబ్‌లో సోమవారం ఆయన మాట్లాడారు. నూతన ప్రభుత్వం ఏర్పడి ఎనిమిది నెలలు గడిచిన ఇప్పటి వరకు చేప పిల్లల పంపిణీ ఊసే లేదన్నారు. గత ప్రభుత్వం మత్స్యశాఖకు నిధులు కేటాయించడమే కాకుండా జీవనోపాధికి అనేక పథకాలను అమలు చేసిందన్నారు. ముదిరాజ్‌లను బీసీ'డీ' నుంచి బీసీ'ఏ'లో మార్చాలని డిమాండ్ చేశారు. రొంపికుంట మత్స్యకార సహకార సంఘం ఉపాధ్యక్షులు రాచకొండ రవి, కోశాధికారి చొప్పరి తిరుపతి, డైరెక్టర్లు బూతగడ్డల శ్రావణ్, కొండిల్ల సతీష్, తాళ్ల రాజేష్, చొప్పరి సతీష్, తాళ్ల కనకయ్యలు పాల్గొన్నారు.

గ్రామాల్లో 'లో లెవల్' కష్టాలు

● వర్షాకాలం వరద ప్రవహించి రాకపోకలకు ఇబ్బందులు

ఓదెల: కొలనూర్-ఓదెల మధ్యన గల లో లెవల్ వంతెన పైనుంచి పారుతున్న వరద నీరు

ఓదెల, జూలై 29: గ్రామీణ ప్రాంతాల్లో ప్రధాన రోడ్ల పై లో లెవల్ వంతెనల వల్ల ప్రజలు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షాకాలంలో లో లెవల్ వంతెనల పైనుంచి వరద ప్రవహిస్తుండడంతో అనేక గ్రామాల్లో రాకపోకలు నిలిచిపోతున్నాయి. కోట్ల రూపాయలు వెచ్చించి రోడ్లు వేస్తున్నా ఒర్రెల వద్ద మాత్రం లో లెవల్ వంతెనలు నిర్మిస్తున్నారు. దీంతో వర్షాకాలం గ్రామాలకు లింకు రోడ్లు తెగి ఇబ్బందులు తప్పడం లేదు. ప్రయాణికులకే కాదు వ్యవసాయ పనులకు వెళ్లే రైతులు, కూలీలు కూడా అవస్థలు పడుతున్నారు. కొందరు లో లెవల్ వంతెనల వద్ద సాహసంతో వరదలోంచి దాటుతూ ప్రమాదాలకు గురవుతున్నారు. ఈ కారణంగా పోలీసులు ముందు జాగ్రత్తగా లో లెవల్ వంతెనలను మూసివేస్తున్నారు. ప్రయాణికులు, ప్రజలు ఇతర దూర మార్గాల ద్వారా రాకపోకలు సాగించాల్సి వస్తుంది. లో లెవల్ వంతెనల స్థానంలో బ్రిడ్జిలు నిర్మించాలని ప్రజలు విజ్ఞప్తులు చేస్తున్న ఎవరు పట్టించుకోవడం లేదు. ఇటీవల కొలనూర్ నుంచి ఓదెల మండల కేంద్రానికి రూ.10కోట్లతో డబుల్ రోడ్డు నిర్మించారు. కొలనూర్‌లోని రైతు వేదిక వద్ద ఉన్న లో లెవల్ వంతెన పైనుంచి వరద ప్రవహిస్తున్నది. దీంతో ఈ రోడ్డులో రాకపోకలు నిలిచాయి. రైతులు వ్యవసాయ భూముల వద్దకు వెళ్ల లేని పరిస్థితి నెలకొంది. కొలనూర్ నుంచి పెద్దపల్లి జిల్లా కేంద్రానికి గల రోడ్డులో కొత్తపల్లి వద్ద ఉన్న రెండు లో లెవల్ వంతెనల పైనుంచి పెద్ద ఎత్తున వరద పోతుండడంతో ప్రమాద హెచ్చరికతో అధికారులు రహదారిపై రాకపోకలను నిలిపివేశారు. దాదాపు 20 ఏళ్లకు పైగా ఇక్కడ ప్రతి వర్షాకాలంలో ఇదే పరిస్థితి నెలకొంటున్నా బ్రిడ్జిలు మాత్రం నిర్మించడం లేదని ప్రజలు నిరసన వ్యక్తం చేస్తున్నారు. గూడెం- మల్యాల గ్రామాల మధ్యన విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద ఒర్రెపై ఉన్న లో లెవల్ వంతెన పరిస్థితి కూడా ఇంతే. ఇక్కడికి వర్షాకాలంలో పోలీసులు తరచూ వెళ్లి పరిశీలించడం, ప్రమాదకర స్థాయిలో వరద ప్రవహిస్తే రాకపోకలను నిలిపివేయడం పరిపాటిగా మారింది. కొలనూర్ బస్టాండ్ నుంచి రైల్వే స్టేషన్ వెళ్లే దారిలో దవాఖాన వద్ద కూడా లో లెవల్ వంతెన ఉంది. కొలనూర్ నుంచి పెగడపల్లి బస్టాండ్ వద్ద కూడా గ్రామంలో లో లెవల్ వంతెన ఉండడం ఇక్కడ భారీగా వరద నీరు వెళ్లుతూ ప్రజలకు ఇబ్బందిగా మారుతుంది. రోడ్ల పై ఉన్న లో లెవల్ వంతెన వద్ద బ్రిడ్జిలను నిర్మించి రాకపోకలు నిలిచిపోకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రమాదకర స్థితిలో కేశన్‌పల్లి కల్వర్టు

ముత్తారం : ప్రమాదకరంగా మారిన కల్వర్టు

ముత్తారం, జూలై 29: మంథని, ఓడేడ్ ప్రధాన రహదారిపై కేశన్‌పలి వద్ద ఉన్న కల్వర్టు ప్రమాదకరంగా మారింది. గతంలో ఇసుక లారీలు వెళ్లడంతో కల్వర్టు మధ్యలో గుంత పడగా తాత్కాలికంగా పూడ్చి వేశారు. కాని ఇటీవల కురుస్తున్న వర్షాలకు సైడ్ వాల్ కూలిపోయి ప్రమాదకరంగా మారింది. కల్వర్టు ఇలా ఉండడంతో వాహన దారులు భయాందోళనకు గురవుతున్నారు. ఎదురెదురుగా వాహనాలు ఎదురుపడితే అంతే సంగతులని రహదారులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కల్వర్టుకు మరమ్మతు చేయించాలని వాహనదారులు కోరుతున్నారు.

నాణ్యమైన విద్యనందించాలి

పెద్దపల్లి రూరల్, జూలై 29: గ్రామీణ ప్రాంత విద్యార్థులకు పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పిస్తూ నాణ్యమైన విద్యనందించేలా చర్యలు చేపట్టాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు దాసరి ఉష ప్రభుత్వాన్ని కోరారు. చీకురాయిలోని ప్రభుత్వపాఠశాలను సోమవారం ఆమె సందర్శించారు. స్కూలు పరిసరాలు, పాఠశాలకు వెళ్లే రోడ్డును పరిశీలించారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. రోడ్డు సౌకర్యంతోపాటు పాఠశాలకు ప్రహరీ ఏర్పాటు చేసి వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బీఆర్ఎస్ పక్షాన పోరాటం చేస్తామని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు లైశెట్టి భిక్షపతి, ఈరబోయిన శ్రీనివాస్, జక్కుల శ్రీకాంత్, పెంచాల శ్రావణ్, తనుగుల రాజు, మొండెద్దుల సదయ్య, ఈదునూరిప్రేమ్, జక్కులనవీన్, జక్కుల భాస్కర్, బాలసాని శ్రీకాంత్, జక్కుల వినయ్, జక్కుల బన్నీ, పెంచాల రాము తదితరులు పాల్గొన్నారు.

జీడీకే-2 ఇంక్లైన్ గని సందర్శన

గోదావరిఖని, జూలై 29: ఇటీవల ప్రమా దం జరిగిన జీడీకే 2 ఇంక్లైన్ గనిని సోమ వారం సింగరేణి ఆపరేషన్ పా డైరెక్టర్ ఎన్‌వీ కే శ్రీనివాస్ సందర్శించారు. గనిలో జరిగిన ప్రమాద వివరాలను తెలుసుకున్న డైరెక్టర్ సంబంధిత మ్యాపును పరిశీలించారు. అనంతరం ప్రమాదం జరిగిన 30ఎల్ఎస్/ 39 డిప్ 3 సీమ్, 3ఎస్/16 ప్యానల్‌ను సందర్శించారు. మైనింగ్ ఇన్‌స్పెక్టర్ డీడీఎంఎస్ ప్రేమ్‌కుమార్ 2 ఇంక్లైన్‌ను సంద ర్శిం చారు. ఇక్కడ ఆర్జీ-1 జీఎం చింతల శ్రీని వాస్, జీఎం సేఫ్టీ కేహెచ్ఎన్ గుప్తా, ఏరియా సేఫ్టీ అధికారి బైద్య, సేఫ్టీ అధికారి దొంత వెంకటేశ్వర్లు, ఏజెంట్ చంద్రశేఖర్, స్టార్జా కంట్రోల్ కట్ట శ్రీధర్, స్టాట్యుటరీ మేనేజర్ రామస్వామి, తిరుపతి, అడిషనల్ మేనేజర్ మాధవరెడ్డి, సర్వే అధికారి వెంకట్‌రావు ఉన్నారు.

నాటు కోళ్ల చోరీ

సుల్తానాబాద్ రూరల్,జూలై 29: కాట్నపల్లిలో సతీశ్ రావుకు చెందిన నాటు కోళ్లు చోరీ అయినట్లు ఎస్ఐ శ్రావణ్ కుమార్ తెలిపారు. సతీశ్ రావు ఇంటి సమీపం లో నాటు కోళ్లు పెంచుకుంటున్నాడు. ఈ నెల 27న రోజు వారీగానే వాటిని ఉంచారు. రాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు దాదాపు 20 నాటు కోళ్లను ఎత్తుకెళ్లారు. వాటి విలువ రూ. 50 వేల వరకు ఉంటుందని ఎస్ఐ తెలిపారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

జాతీయ పురస్కారానికి మధు ఎంపిక

బొంకూరి మధు

కోల్‌సిటీ, జూలై 29: గోదావరిఖనికి చెందిన ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు బొంకూరి మధు జాతీయ పురస్కారానికి ఎంపిక య్యారు. దళిత, బీసీ అణగారిన వర్గాలకు దిక్సూచిగా దళిత ఉద్యమ కెరటం బొంకూరి మధును నల్లవజ్రం పురస్కారానికి ఎంపిక చేశారు. ఆగస్టు 10, 11 తేదీలలో గోదావరిఖనిలో మధు అవార్డు అందుకోనున్నారు. ఈ పురస్కారానికి ఎంపిక చేసిన తారా ఆర్ట్స్ అకాడమీ జాతీయ అధ్యక్షుడు సంకె రాజేశ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

నేడు రెండో విడుత రైతు రుణమాఫీ విడుదల

పెద్దపల్లి, జూలై29: రైతు రుణమాఫీ రెండో విడత నిధులను ప్రభుత్వం ఈ నెల 30న ఉదయం 11 :45 గంటలకు విడుదల చేయనుదని కలెక్టర్ కోయ శ్రీ హర్ష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రెండో విడుతలో రూ. లక్ష నుంచి రూ. 1. 50 లక్షల దాకా రైతుల పంట రుణాలను మాఫీ చేయనున్నట్లు తెలిపారు. మంగళవారం కలెక్టరేట్‌లో ప్రజాప్రతినిధులు, వ్యవసాయ, సహకారశాఖ, బ్యాంకు అధికారులు, సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

గని ప్రమాద బాధ్యుడిపై చర్యలు తీసుకోవాలి

గోదావరిఖని, జూలై 29: జీడీకే- 2 ఇంక్లైన్ గని ప్రమాదానికి బాధ్యులైన అండర్ మేనేజర్ భరత్‌పై చర్యలు తీసుకోవాలని ఏఐటీయూసీ నాయకులు డిమాండ్ చేశారు. ప్రమాద ఘటనను నిరసిస్తూ ఏఐటీయూసీ నాయకులు సోమవారం గని ఆవరణలో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. గాయపడిన ముగ్గురు కార్మికులు పని స్థలంలో ప్రమాదం పొంచి ఉందని మైనింగ్ సర్దార్‌కు ముందుగా చెప్పినా వినిపించుకోకుండా అండర్ మేనేజర్ భరత్ బలవంతంగా పనులు చేయిండంతో టాప్ కూలిందని ఆరోపించారు. ప్రమాద ఘటనపై విచారణ జరుగుతున్నదని, బాధ్యులపై చర్యలు తీసుకుంటామని ఆర్జీ-1 జీఎం చింతల శ్రీనివాస్ హామీ ఇవ్వడంతో నిరసన విరమించారు. ఇక్కడ ఏఐటీయూసీ పిట్ సెక్రటరీ పర్లపల్లి రామస్వామి, నాయకులు మిట్ట శంకర్, ఎస్ వెంకట్‌రెడ్డి, రవి, పెద్దెళ్లి శంకర్, కార్మిక సంఘాల నాయకులు యాదగిరి సత్తయ్య, మాదాసు రామ్మూర్తి, పీ రవి, వడ్డెపల్లి శంకర్ ఉన్నారు.

కార్మికుల సమస్యల పరిష్కారంపై చర్చలు

పాలకుర్తి,జూలై29: కేశోరాం సిమెంట్ కర్మాగారంలో పర్మినెంట్ కార్మికుల సమస్యల పరిష్కారంపై సోమవారం యూనియన్ అధ్య క్షుడు బయ్యపుమనోహర్‌రెడ్డి, వర్కింగ్‌ప్రెసిడెంట్ పర్శవేని శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి దాడి మహేశ్, కార్యవర్గ సభ్యులు, సీవోవో అభయ్,ప్లాంట్ హెడ్ శ్రీనివాస్‌రెడ్డితో చర్చించారు. ఇటీవల సీవోవో అభయ్ కర్మాగారానికి వచ్చిన సందర్భంగా చర్చించిన పలు సమస్యలను ప్లాంట్‌హెడ్ శ్రీనివాస్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. సమస్యల పరిష్కారానికి వారంలోగా అగ్రిమెంట్ చేయాలని ఒప్పందం కుదరినట్లు తెలిపారు. వర్కర్స్ క్లబ్‌లో సౌకర్యాలు మెరుగు పరిచేందుకు గతంలో చేసిన అగ్రిమెంట్ ప్రకారం రూ.70వేలు విడుదల చేయాలని, అదనంగా రూ. 3 లక్షలు మంజూరు చేయాలని కోరారు. మహిళా క్లబ్‌కు సైతం రూ.2లక్షలు విడుదల చేయాలని విన్నించారు. హెచ్ఆర్‌హెడ్ పార్థసారథి, క్లబ్ సెక్రటరీ పొతుల ప్రసాద్, నాయకులు ఈదునూని నారాయణ, దేవి శ్రీనివాస్, తప్పట్ల మోహన్, సుద్దాల కుమారస్వామి, బూర్ల దామోదర్, సందవేణిరాములు, బాబుమల్ కిశోర్, దశరథం, కే రవి, పర్శవేనిరాజు, విశ్వనాథం, గుంపు శంకర్, పుట్టకొమురయ్య, రాయగట్టు, చిన్నపర్వతాలు, గొట్టేరవి తదితరులు పాల్గొన్నారు.

హమాలీ కార్మికులకు గుర్తింపు కార్డులు

సుల్తానాబాద్, జూలై 29 : ఫర్టిలైజర్ హమాలీ కార్మికులకు ఏఐటియూసీ గుర్తింపు కార్డులను సుల్తానాబాద్‌లో సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి సునీల్ మాట్లాడారు. రాష్ట్రంలో లక్షలాదిగా ఉన్న అన్నీ కేటగిరీల హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రమేశ్, శ్రీను, రాజు, చంద్రయ్య, అంజయ్య, రవి, శివ తదితరులున్నారు.

బస్సు యాత్రను జయప్రదం చేయండి

రామగిరి, జూలై29: సీపీఎం రాష్ట్ర కమిటీ చేపట్టిన సింగరేణి పరిరక్షణ బస్సు యాత్రను జయప్రదం చేయాలని పార్టీ జిల్లా కార్యదర్శి ముత్యం రావు కోరారు. సెంటినరీకాలనీలో సోమవారం బస్సు యాత్ర వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈనె 31న గోదావరిఖనిలో భారీ బహిరంగ సభ, ఆగస్టు 1న సెంటినరీకాలనీలో బస్సు యాత్ర పర్యటన ఉంటుందని వివరించారు. సమావేశంలో నాయకులు దొమ్మేటి కొమురయ్య, ఎడ్డు కుమార్, హామీద్ పాషా, రమణారెడ్డి, వేణుగోపాల్, తిరుపతి, శ్రీనివాస్, మల్లయ్య, జగదీష్, హరి, రాజేశ్, ఓదెలు పాల్గొన్నారు.

సింగరేణి పరిరక్షణ యాత్రకు మేముసైతం...

కోల్‌సిటీ, జూలై 29: సింగరేణి సంస్థ పరిరక్షణకు సీపీఎం చేపట్టిన యాత్రకు వామపక్ష పార్టీలు మద్దతు ప్రకటించాయి. గోదావరిఖనిలోని సీపీఎం కార్యాలయంలో సోమవారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. సీపీఎం జిల్లా కార్యదర్శి వైయాకయ్య, సీపీఐ నుంచి విశ్వనాథ్, చంద్రయ్య, రాజేందర్, సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథ మాస్ లైన్ నుంచి తోకల రమేశ్, ఐఎఫ్‌టీయూ కార్మిక సంఘాల నాయకులు పాల్గొని మద్దతు ప్రకటించారు. సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ముత్యంరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎం రామాచారి, మహేశ్వరి, నర్సయ్య, గణేశ్, జ్యోతి, రవీందర్ పాల్గొన్నారు.

తండ్రి మందలించాడని ఆత్మహత్య

రమేశ్‌రెడ్డి (ఫైల్)

ముత్తారం, జూలై 29: తండ్రి మందలించడంతో మనస్తాపా నికి గురైన యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన ము త్తారంలో సోమవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. గ్రామానికి చెందిన మారం రమేశ్ రెడ్డి (30) ఏంబీఏ పూర్తి చేసి, మూడేళ్లుగా ఖాళీగానే ఉంటున్నాడు. కనీసం వ్యవసాయ పనులకైనా సహాయపడాలని దీంతో తండ్రి మారం రాజిరెడ్డి మందలించగా, రమేశ్ రెడ్డి మనస్తాపానికి గురై పురుగుల మందు తాగాడు.గమనించిన కుటుంబ సభ్యులు పెద్దపల్లి దవాఖానకు తరలించగా పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. తల్లి పద్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినుట్ల ఎస్ఐ మధుసూదన్ రావు తెలిపారు. ఒక్కగానొక్క కొడుకు మృతి చెందడంతో తల్లి దండ్రుల రోదనలు మిన్నంటాయి.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

జ్యోతినగర్, జూలై 29: ఎన్టీపీసీలోని ట్రినిటి డిగ్రీ కళాశాలలో 2006-09 బ్యాచ్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం సోమవారం మాతంగికాలనీ రోడ్‌లోని ఓ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. పూర్వ విద్యార్థులు పిల్లపాపలతో వచ్చి ఆనందంగా గడిపారు. అప్పటి జ్ఞాపకానలు నెమరువేసుకున్నారు. గురువులను సన్మానించారు. ఇక్కడ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ వెంకట్‌రెడ్డి, అధ్యాపకులు సురేశ్, శ్రీనివాస్, భాస్కర్, తాజొద్దీన్ బాబా, పూర్వ విద్యార్థులు గట్టు శ్రీనివాస్, పులుగం స్వప్న, అరుణ, చిలుక రామ్మూర్తి, శ్వేత, ఎనగందుల శ్రీకాంత్, కుమార్, వెంకటేశ్, పరమేశ్వర్, రాజేశ్, లక్ష్మణ్, తిరుపతి, విజయలక్ష్మి, గౌరి, లావణ్య, కోమళ, సరళ, స్రవంతి, నాగరాజు, స్వామి ఉన్నారు.

వాహనాల తనిఖీ

రామగిరి, జులై 29: మండలంలోని బేగంపేట ఎక్స్ రోడ్‌లో మంథని సీఐ బి రాజు ఆధ్వర్యంలో వాహనాలను తనిఖీ చేశారు. ధ్రువీకరణ పత్రాలు లేని వాహదారులకు జరిమాన వేశారు. బ్లాక్ ఫిల్మ్ ఉన్న వాహనాలను గుర్తించి వాటిని తొలగించారు. సరైన పత్రాలు లేకున్నా, మద్యం తాగి, హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలుంటాయని హెచ్చరించారు. ఇక్కడ రామగిరి, ముత్తారం ఎస్ఐ లు సందీప్ కుమార్, మధుసూదన్ రావు, సిబ్బంది పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME

★ Nagarapu Devender, S/o. Chinna Mallaiah, my spouse Name is Nagarapu Bagya Laxmi, H.No. 4-5-1/1, Gambhiraopet, Rajanna Sircilla Dist, my spouse Name is changed as Nagarapu Bhagya.
NTK-325513

CHANGE OF NAME

★ I NALUMAS SHRIMATHI (Old Name) R/O. 6-44,MEDIPALLI, JAGITYAL. Hence changed my name as KOTAGIRI NISHITHA W/O. KOTAGIRI NAGESH (New Name)
NTK-326207

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

అరెస్టులు చేయడం సబబు కాదు

జ్యోతినగర్, జూలై 29: బసంత్‌నగర్ వద్ద రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జిపైన బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తి చేసిన రోడ్డును కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించాలని నిరసనకు వెళ్లిన బీఆర్ఎస్ కార్యక ర్తలను అరెస్టులు చేయడం సబబు కాదని బీఆర్ఎస్ నేత కౌశిక హరి అన్నారు. సోమవారం పోలీసులు కౌశికహరిని హౌస్ అరెస్టు చేయగా ఆయన తన స్వగృహంలో మాట్లాడారు.బీఆర్ఎస్ ప్రభుత్వం రోడ్డు నిర్మాణం పూర్తి చేయగా ఎన్నికల కోడ్ కారణం గా ప్రారంభించలేదన్నారు. వాహనాలను వెళ్లని వ్వడం లేదని నిరసన తెలుపుతుంటే అరెస్టు చేయడం పోలీసులకు తగదన్నారు. ప్రమాదాలు జరుగక ముందే కాంగ్రెస్ ప్రభుత్వం రోడ్డును ప్రారంభించాలని డిమాండ్ చేశారు.

బీసీ కుల గణన చేపట్టాలి

మంథని, జూలై 29: కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు బీసీ కుల గణన చేసి, కొత్త రిజర్వేషన్ల ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని బహుజన సేన రాష్ట్ర ఉపాధ్యక్షుడు తగరం శంకర్‌లాల్ డిమాండ్ చేశారు. మంథని ప్రెస్‌క్లబ్‌లో సోమవారం ఆయన మాట్లాడారు. రిజర్వేషన్ల కోసం బీసీ కులాలకు చెందిన ప్రతి ఒక్కరూ ఐక్యంగా ఉద్యమించాలని కోరారు. రిజర్వేషన్ల పెంపు కోసం సీఎం రేవంత్‌రెడ్డి చొరవ తీసుకోవాలని విన్నవించారు. సర్పంచుల ఫోరం మంథని మండల మాజీ అధ్యక్షుడు కనవేన శ్రీనివాస్, ఎంపీ టీసీల సంఘం మాజీ అధ్యక్షుడు పెగడ శ్రీనివాస్, బీసీ సంఘం నాయకులు అడిచర్ల సమ్మయ్య పాల్గొన్నారు.

ఎన్టీపీసీ ఉద్యోగి ఆత్మహత్యాయత్నం

జ్యోతినగర్, జూలై 29: రామగుండం ఎన్టీపీసీ పరిపాలన భవనంలో కలకుంట్ల శ్రీపతిరావు అనే ఎన్టీపీసీ ఉద్యోగి సోమవారం నిద్రమాత్రలు మింగి ఆత్మహత్యయత్నకు యత్నించాడు. గమనించిన యాజమాన్యం, సీఐఎస్ఎఫ్ సిబ్బంది వెంటనే టౌన్‌షిప్‌లోని ఎన్టీపీసీ ధన్వంతరి దవాఖానకు తరలించారు. ఐఎన్టీయూసీకి చెందిన ఓ జాతీయ నాయకుడి వేధింపులతో ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిసింది. ఎన్టీపీసీలో సదరు నాయకుడు అనేక అక్రమాలకు పాల్పడగా శ్రీపతిరావు సీబీఐకి ఫిర్యాదు చేశాడు. కక్ష సాధింపు చర్యగా 2019 జనవరి 2న ఇక్కడి నుంచి కేరళలోని కాయంకుళం ఎన్టీపీసీకి బదిలీ చేయించడాని, అక్కడ శ్రీపతిరావు తీవ్ర ఆనారోగ్య సమస్యలతో 2021 డిసెంబర్ 16న మెడికల్ గ్రౌండ్స్ కింద తిరిగి రామ గుండం ప్రాజెక్టుకు డిప్యూటేషన్‌పై వచ్చాడు. డిప్యూటేషన్ కాలపరిమితి ఇటీవల ముగియడం, శ్రీపతిరావుకు మరింతగా ఆనారోగ్య సమస్యలు ఏర్పడడం, ఈ ఏడాది డిసెంబర్‌లో రిటైర్మెంట్ ఉండడంతో తనను ఇక్కడే కొనసాగించాలని యాజమా న్యానికి దరఖాస్తు చేసుకున్నాడు. మళ్లీ ఆ ఐన్టీయూసీ నేత ఇక్కడి నుంచి బదిలీ చేసేందుకు అధికారులపై ఒత్తిడి చేయడంతో తట్టుకోలేక ఆత్మహత్యకు యత్నించినట్లు తెలిసింది.

చికిత్స పొందుతూ రైతు మృతి

పెద్దపల్లి రూరల్, జూలై 29: దస్తగిరిపల్లికి చెందిన యువరైతు మద్యం మత్తులో ఆత్మహత్యకు యత్నించగా చికిత్స పొందుతూ చనిపోయాడు. స్థానికులు, కుటుంబసభ్యుల తెలిపిన వివరాలిలా ఉన్నాయి. దస్తగిరిపల్లికి చెందిన సుధాకర్ భార్యపిల్లలతో గౌరెడ్డిపేటలో నివాసం ఉంటూ భూమిని కౌలుకు తీసుకుని వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో గత గురువారం కుటుంబ సభ్యులు మద్యం మానేయాలని చెప్పిన వినకుండా బయటకు వెళ్లాడు. మద్యంలో పురుగుల మందు తాగాడు. అనంతరం సన్నిహితులకు ఫోన్ చేసి చెప్పడంతో వారు వెంటనే కుటుంబసభ్యులకు సమాచారం ఇచ్చారు. పెద్దపల్లిలో ప్రథమ చికిత్స చేయించిన అనంతరం కరీంనగర్